షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 21 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## జేపీసీకి జమిలి బిల్లు

- లోక్‌సభలో తీర్మానం ఆమోదం
- ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు..
- ఉభయసభలు నిరవధిక వాయిదా
- పార్లమెంట్ గేటు వద్ద ఆందోళనలు, నిరసనలు చేపట్టరాదు
- స్పీకర్ ఓం బిర్లా

# మాకో ఇల్లు కావాలి

- ప్రభుత్వం లబ్ధిదారుల జాబితాను ప్రకటిస్తే.. పనులు ప్రారంభించేందుకు రెడీగా ఉన్నారు
- ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం తెలంగాణ ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.
- ఈ సర్వే తర్వాత లబ్ధిదారుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది
- బాగానే ఉన్నా.. అసలు పొలిటికల్ సినిమా ఇప్పుడే స్టార్ట్ అయ్యింది.
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు



హైదరాబాద్

ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం తెలంగాణ ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం లబ్ధిదారుల జాబితాను ప్రకటిస్తే.. పనులు ప్రారంభించేందుకు రెడీగా ఉన్నారు. ప్రభుత్వం ఒక్కో ఇల్లుకు రూ.5 లక్షలు ఇవ్వనుంది. దీంతో మరికొన్ని డబ్బులు కలిపి ఇల్లు కట్టుకోవాలని చాలామంది ఆశగా ఉన్నారు. అటు లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్నారు. ఈ సర్వే తర్వాత లబ్ధిదారుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. బాగానే ఉన్నా.. అసలు పొలిటికల్ సినిమా ఇప్పుడే స్టార్ట్ అయ్యింది. గ్రామాలు, పట్టణాల్లో కాంగ్రెస్ నాయకుల ఇళ్లన్నీ కిటకిటలాడుతున్నాయి. ఇండ్ల కోసం ఎదురుచూసేవారు కాంగ్రెస్ లీడర్ల చుట్టూ తిరుగుతున్నారు. అన్నా.. మనకో ఇల్లు మర్చిపోకే.. అంటూ ఎక్కడ కలిస్తే అక్కడ గుర్తు చేస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండటంతో.. లీడర్లు కూడా ఆచితూచి మాట్లాడుతూ.. - మిగతా3లో




## కేటీఆర్‌కు భారీ ఊరట

- ఫార్ములా- ఈ కార్ రేసు.. హైకోర్టు సంచలన తీర్పు..
- వారం రోజుల వరకూ కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు
- ఏసీబీ తన దర్యాప్తును కొనసాగించవచ్చు
- ఈనెల 30 లోగా రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు

హైదరాబాద్

ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు భారీ ఊరట లభించింది. వారం రోజుల వరకూ కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ తన దర్యాప్తును కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. ఈనెల 30 లోగా రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణ ఈనెల 27కి వాయిదా వేస్తూ తీర్పు వెలువరించింది. కాగా, ఫార్ములా-ఈ కారు రేసు - మిగతా3లో



## మానవ తప్పిదం వల్లే కూలిన చాపర్

- జనరల్ బిపిన్ రావత్ మృతిపై లోక్‌సభలో రిపోర్టు
- రావత్ ప్రయాణిస్తున్న ఎంఐ 17 వీ5 హెలికాప్టర్ 2021 డిసెంబర్ 8వ తేదీన ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే.
- ఆ ప్రమాదం పట్ల రక్షణశాఖ స్థాయి సంఘం కమిటీ నివేదికను తయారు చేసింది.

## ఫార్ములా - ఈ రేస్‌పై రేవంత్ రెడ్డి చెప్పింది శుద్ధ అబద్ధం

- కేటీఆర్‌పై పెట్టింది డొల్ల కేసు అని తొలి అడుగులోనే తేలిపోయింది
- రేసింగ్‌పై చర్చ జరపండి.. నిజనిజాలు ప్రజలకు తెలుస్తాయి.
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు




హైదరాబాద్

ఫార్ములా ఈ రేస్‌పై శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పింది శుద్ధ అబద్ధం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. రేవంత్ కుట్రలను ఎండగడుతూ.. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో - మిగతా3లో


# హద్దుల్లేని కేటీఆర్ అక్రమాలతో వారు బలి

- ఫార్ములా ఈ కారు రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవం
- అక్రమాలు జరిగినట్టు పలు ఆధారాలున్నా... కడిగిన ముత్యమంటూ కేటీఆర్ తనకు తానే సర్టిఫికేట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదం
- ప్రభుత్వం పంపిన ఆధారాలపై గవర్నర్ న్యాయసలహా తీసుకొని కేసుకు అనుమతించాక ఇది అక్రమ కేసు ఎలా అవుతుంది
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్

మాజీ మంత్రి కేటీఆర్‌పై ఈ ఫార్ములా కేసు సక్రమమే అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. ఫార్ములా ఈ కారు రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవమన్నారు. అక్రమాలు జరిగినట్టు పలు ఆధారాలున్నా... కడిగిన ముత్యమంటూ కేటీఆర్ తనకు తానే సర్టిఫికేట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదమన్నారు. ప్రభుత్వం పంపిన ఆధారాలపై గవర్నర్ న్యాయసలహా తీసుకొని కేసుకు అనుమతించాక ఇది అక్రమ కేసు ఎలా అవుతుందని ప్రశ్నించారు. చట్టపరంగా కేసు నమోదు అయినందున దీనిపై - మిగతా3లో





## మందిర్-మసీదు వివాదాలు పెరగడం ఆందోళనకరం

- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్
- మన దేశం సామరస్యంగా ఉంటుందని ప్రపంచానికి చాటాల్సిన అవసరం ఉంది
- చిరకాలంగా మనం సామరస్యంతో జీవిస్తున్నాం
- ప్రపంచానికి సామరస్య సందేశాన్ని అందించాలంటే అందుకు మనం ఆదర్శంగా నిలవాలి

## మైనర్లు వాహనాలు నడుపుతూ

# పట్టుబడితే తల్లిదండ్రులు జైలుకే





షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి డిసెంబరు 20

తల్లిదండ్రులు మైనర్ లకు వాహనాలు ఇచ్చి డ్రైవింగ్ చేయుటకు సహకరించ వద్దని తల్లి దండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించాలని సిరిసిల్ల జిల్లా జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ఐదు రోజుల్లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో 285 వాహనాలనుసీజ్ చేసినట్లు ఎస్పి తెలిపారు.

తరచుగా మైనర్ బాలురు బాలికలు వాహనాలను డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కేసులు తప్పవని ఎస్పి హెచ్చరించారు.

జిల్లా వ్యాప్తంగా మైనర్ లు చేస్తున్న డ్రైవింగ్ ల విషయంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు, డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన మైనర్లకు, తల్లిదండ్రులకు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో కౌన్సెలింగ్ నిర్వహించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు.



## ఘనంగా ఇగ్నిసిస్

# ఇంటర్నేషనల్ స్కూల్ స్పోర్ట్స్ కార్యక్రమం....





**–పిల్లల ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి–**
**మాదాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్**

**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి డిసెంబర్ 20:** ఇగ్నిసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ యుఫోరియా 2024-25 స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాదాపూర్ డిసిపి డాక్టర్ వినీత్, పద్మశ్రీ జ్ఞాన గాంధీ విచ్చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఇతర కల్చరల్ క్రికెట్, డాన్సింగ్, బాక్సింగ్ ,లాంటి భరతనాట్యం, ఇలాంటి కార్యక్రమాలను ముఖ్య అతిథుల ముందు ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాదాపూర్ డిసిపి డాక్టర్ వినీత్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని అన్నారు. ఇక్కడ ఈ పిల్లలు చేస్తున్న నృత్యాలు చూస్తుంటే నా స్కూల్ చిన్నతనం గుర్తొస్తున్నాయని ఆయన తన జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈ స్కూల్ పిల్లలలో చదువుతో పాటు ఎంతో నైపుణ్యత, క్రీడా ఉత్సవం ఎంతగానో ఉంది అని కొనియాడారు. ఈ పిల్లలు చేస్తున్న నృత్యాలు చూస్తుంటే కళ్ళు చెదిరే విధంగా ఉన్నాయని అన్నారు. ఈ ప్రదర్శనలు ఎంతో గొప్పగా ఉన్నాయని పిల్లలు బావి భవిష్యత్తులో మరింత పైకి ఎదగాలని మాదాపూర్ డిసిపి వినీత్ సూచించారు. అనంతరం పద్మశ్రీ జ్ఞాన గాంధీ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు క్రీడలకు సంబంధించిన అన్ని ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ స్కూల్ యాజమాన్యం పిల్లలకు



ఎంతగానో చదువు చక్కగా చెప్పి వారి భవిష్యత్తును ఇంకా పైకి తీసుకెళ్లడానికి మరింత కృషి చేయాలని నేను కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సీఈవో దివ్య దంపతులతో పాటు, స్కూల్ యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు.

## హార్ట్ ఫుల్ నెస్ ఆధ్వర్యంలో

## విద్యార్థులకు మూడు రోజుల శిక్షణా తరగతులు





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి డిసెంబరు 20:** ఎల్లారెడ్డి పేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హార్ట్ ఫుల్ నెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా హార్ట్ ఫుల్ నెస్ కార్యనిర్వాకుడు మంచాల గణేష్ మాట్లాడుతూ 2025 మార్చిలో జరిగే వార్షిక పరీక్షలకు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా మానసికంగా ధైర్యంగా ఉండాలని వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉదయం, సాయంత్రం, ఇంటి దగ్గర యోగా ధ్యానం చేయాలని అన్నారు. ధ్యానం ద్వారానే విద్యార్థులు ఒత్తిడిని ఎదుర్కొని మానసికంగా బలంగా తయారై ఎలాంటి భయాలకు లోను కాకుండా పరీక్షల్లో విజయం సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.వనజా కుమారి, అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, గీత ప్రవళిక గౌతమి సాగర్ తదితరులు

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న హాఫీజ్ పేట్ డివిజన్

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్

**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి డిసెంబర్ 20:** హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని డబుల్ బెడ్ రూం కాలని వాసుల నేతృత్వంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలు చిన్నారుల ఆట పాటలతో సందడిగా కొనసాగింది, కార్య నిర్వహకులు సుధీష్ మరియు కాలని అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు వేడుకల్లో పాల్గొన్న బాలింగ్ గౌతమ్ గౌడ్ ప్రసంగిస్తూ పవిత్రమైన ఏసుక్రీస్తు జన్మదిన సంబరాల్లో భాగంగా సెమీ క్రిస్మస్ వేడుకల్లో మతాల అతీతంగా కాలని వాసులందరు జరుపుకోవడం



చాలా సంతోషకరంగా ఉందంటూ ప్రతి సంవత్సరం ఇలాగే ఐకమత్యంతో అన్నీ పండుగలు చేసుకోవాలని కోరుకుంటున్నాను అనీ తెలియచేసారు. కార్యక్రమంలో పాస్టర్ రమేష్ డబుల్ బెడ్ రూం కాలని అసోసియేషన్ సభ్యులు స్థానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని

# కలిసిన వెలిచాల రాజేందర్ రావు

**జనవరి మొదటి వారంలో కరీంనగర్ కు వస్తానని ముఖ్యమంత్రి హామీ..**

**మీరు రాస్తున్న ఆర్టికల్స్ అద్భుతంగా ఉంటున్నాయని ముఖ్యమంత్రి కితాబు**

**అభివృద్ధి పనులతో పాటు పలు అంశాలపై సుదీర్ఘంగా ముఖ్యమంత్రి తో చర్చించిన రాజేందర్ రావు**

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి డిసెంబర్ 20:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన నేపథ్యంలో హైదరాబాద్ లోని అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పలు అభివృద్ధి పనులు, కాంగ్రెస్ పార్టీ పటిష్టత, స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలతో పాటు పలు అంశాలపై ముఖ్యమంత్రి తో రాజేందర్ రావు సుదీర్ఘంగా చర్చించారు. కరీంనగర్ పర్యటనకు రావాలని ఆయన ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. రాజేందర్ రావు విన్నపానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. జనవరి మొదటి వారంలో కరీంనగర్ కు తప్పకుండా వస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తన పర్యటనకు సంబంధించి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో సమన్వయం చేసుకోవాలని రాజేందర్ రావుకు సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును మరింత వేగవంతం చేయాలని రాజేందర్ రావు ముఖ్యమంత్రిని కోరారు. ఇప్పటికే పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు సాగుతున్నాయని, వివిధ పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివిధ దినపత్రికల్లో మీరు రాస్తున్న ఆర్టికల్స్ అద్భుతంగా ఉంటున్నాయని, చక్కగా రాస్తున్నారని రాజేందర్ రావును ముఖ్యమంత్రి అభినందించారు. ఆర్టికల్స్ ను తాను క్షుణ్ణంగా చదువుతున్నానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇదే ఒరవడిని నిరంతరం కొనసాగించాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మరిన్ని ఆర్టికల్స్ రాయాలని ముఖ్యమంత్రి రాజేందర్ రావుకు సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రికి రాజేందర్ రావు వివరించారు. ఇందుకోసం నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రాజెక్టులు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి దృష్టికి రాజేందర్ రావు తీసుకువచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి చేపట్టిన పథకాలు, కార్యక్రమాలను గ్రామ గ్రామా నా విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని వివరించారు. అదే విధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా ఇప్పటి నుంచే ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు పోవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనతో కాంగ్రెస్ పార్టీ పటిష్టత,



ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేకంగా మాట్లాడడం ఆనందం కలిగించిందని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. జనవరి నెలలో కరీంనగర్ లో పర్యటిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పర్యటనకు సంబంధించి సమన్వయం చేసుకోవాలని సూచించారని చెప్పారు. ఇంకా అనేక విషయాల పై ముఖ్యమంత్రి తో చర్చించామని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు.

## జనవరి 27 న జరిగే

## ఎమ్మార్పీఎస్ సభను విజయవంతం చేయాలి

**అడ్డ గూడూరు ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్**




**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి డిసెంబరు 20:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని జనవరి 27 న హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగే దండోరా సాంస్కృతిక కార్యక్రమాన్ని అడ్డ గూడూరు మండల మాదిగ సోదరులంతా హాజరై విజయవంతం చేయాలని అడ్డ గూడూరు మండల ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్ మాదిగ పిలుపునిచ్చారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా మారునున్న

## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు

**ఈనెల 28,29,30, 31 తేదీ వరకు బ్యాంకు సేవలు నిలిపివేత**

**అడ్డ గూడూరు బ్యాంకు మేనేజర్ రాజేంద్ర ప్రసాద్**



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి డిసెంబర్ 20:** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకుగా పేరు మారనుందని అడ్డ గూడూరు బ్యాంక్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ గురువారం పత్రికా ప్రకటనలో వినియోగదారులకు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇక నుంచి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా మారుతున్నందున ఈ నెల 28, 29,30,31 తేదీల్లో బ్యాంకు అన్ని లావాదేవీలు నిలిపి వేయనున్నట్లు తెలిపారు. జనవరి 1 2025 నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా అన్ని లావాదేవీలు జరుగుతాయి అన్నారు. బ్యాంకు ఖాతాదారులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, క్యాషియర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం...

**విశ్వ జ్ఞాని బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదు**



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి డిసెంబరు 20:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం అఖిల పక్షం ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను శుక్రవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం తో దేశంలో కోట్లాది మంది అణగారిన వర్గాల గొంతు గా మారి అన్నీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన విశ్వ జ్ఞాని బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదన్నారు. దేశంలో నెంబర్ 2 నేత అని చెప్పుకునే అమిత్ షా అవమానకర రీతిలో వాఖ్యలు చేయడం దురదృష్ట కరమని వారు అన్నారు.వెంటనే ఆయన వాక్యాలు వెనక్కి తీసుకుని భారత జాతికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రధాని మోడీ కి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అమిత్ షా ను తన క్యాబినెట్ నుండి భర్తరఫ్ చెయ్యాలని,మొదటి నుండి అంబేద్కర్ మీద ఇష్టా రీతిన మాట్లాడడం భాజపా వారికి అలవాటే అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.అమిత్ షా క్షమాపణలు చెప్పని యెడల దేశ వ్యాప్తంగా భాజపాకు తీవ్ర ప్రతిఘటన తప్పదని వారు హెచ్చరించారు.

## చెలిమిళ్ళ గ్రామంలో

# ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి డిసెంబరు 20:** ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని చెలిమిళ్ళ గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. చెలిమిళ్ళ గ్రామానికి చెందిన రైతు కరుణాకర్ గౌడ్ తన పాడి పశువుల కోసం సుమారు లక్ష రూపాయల విలువగల పశుగ్రాసం నిల్వ చేసుకున్నాడు.గురువారం అర్ధరాత్రి ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. గ్రామస్థుల సహాయంతో 101కు ఫోన్ చేయడంతో ఫైరింజన్ రావడంతో మంటలు ఆర్పే లోపు పశుగ్రాసం మొత్తం కాలి బూడిదై పోయింది. తన పశువులు ఆకలితో అలమటిస్తాయి అని, తిరిగి పశుగ్రాసం కొనడానికి తనకు ఆర్థిక స్తోమత లేదని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కరుణాకర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇతర రాష్ట్రాల కార్మికుల వలన తమ జీవనోపాధి కరువైందని కోరుట్ల పెయింటర్స్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి డిసెంబర్ 20:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోకి ఇతర రాష్ట్రాల పెయింటర్ లు రావడం వలన స్థానిక కోరుట్ల పెయింటర్స్ కు ఉపాధి క్షీణించి అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కోరుట్ల పెయింటర్స్ తమ జీవన ఉపాధి ఐన పెయింటింగ్ పనులు లేకపోవడం వలన కొంతమంది గల్ఫ్ దేశాలకు వలస కూలీలుగా వెళ్లవలసి వస్తుందని అలాగే కొంతమంది జీవనోపాధి లేక వ్యాపారాలు కానీ బయట దేశాలకు గాని వెళ్లే స్తోమత లేక ఆత్మహత్యలకు కూడా పాల్పడడం జరిగిందని దీనికి అధికారులు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరుట్ల పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు అడ్లపాటి గంగాధర్ ఉపాధ్యక్షులు ప్రేమ్ సాగర్, సంఘం సభ్యులు హరీష్, బాబా పఠాన్, రాజా బోస్, వెంకటేష్, శివకుమార్, అబ్దుల్ ఖలీం, వెన్నం రాము, దత్తాద్రి, వాజిద్, రఘు, సునీల్, శశి కుమార్, నరేష్, కరీం ఖాన్, మున్ను, ఇజ్జగిరి గణేష్ సభ్యులు ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయని స్థానిక అష్టలక్ష్మి దేవాలయం నుంచి కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రీకృష్ణ దేవాయలం వరకు మోటర్ బైక్ ర్యాలీ నిర్వహించారు

## రాఘవ పేట లో ఘనంగా మల్లన్న పట్నాల నాగవల్లి వేడుక





**ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యా సాగర్ రావు**

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి డిసెంబర్ 20:** మండలంలోని రాఘవ పేట గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరి రాజు కుమార్ యాదవ్ మల్లన్న పట్నాల నాగవెల్లి వేడుకను శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొన్నారు. అనంతరం ఒగ్గు కళాకారుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేసి, కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్, బిఆర్ఎస్ వి నియోజకవర్గం నాయకులు బైరి రవికుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాకేష్ యాదవ్, నాయకులు సోము శ్రీనివాస్, శేఖర్, రాజు కుమార్, మహేష్, మధు లతో పాటు ఒగ్గు కళా బృందం అధ్యక్షులు చిన్న మల్లయ్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు మహాదేవ్ పూర్ జిల్లా పరిషత్తు సెకండరీ పాఠశాల బాలికలు ఎంపిక



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి డిసెంబరు 20:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ లో బేస్ బాల్ పోటీలో మహాదేవ్ పూర్ జడ్పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఎంపికైన 9 వ తరగతి మట్టి పావని బామండ్ల అంజలి రజాకర్ పదవ తరగతి గన్ను వాసు విద్యార్థిని విద్యార్థులు బేస్ బాల్ విభాగంలో ఎంపికయ్యారు . వీరు ఈ నెల 18, 19, 20, 21, తేదీలలో రాష్ట్ర స్థాయి పోటీలు ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న క్రీడల్లో పాల్గొంటారని గురుసింగా పూర్ణిమ ఫిజికల్ డైరెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను మహాదేవ్ పూర్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఎంఈఓ ప్రకాష్ బాబు అభినందించారు అదేవిధంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పి సరిత విద్యార్థుల విద్యార్థులను అభినందిస్తూ మారుమూల ప్రాంతమైన మహాదేవ్ పూర్ పాఠశాల కు అలాగే జిల్లాకు ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పాఠశాల బోధనేతర సిబ్బంది పిఆర్టియు తెలంగాణ ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత మండల శాఖ అధ్యక్షులు ఎల్కాటి శరత్, పాల్గొన్నారు


## ఇంటర్ ప్రాక్టికల్స్ పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా నోడల్ అధికారి సాయి శ్రీధర్**




**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి డిసెంబర్ 20:** నర్సంపేట పట్టణంలోని ఎస్ ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ను జిల్లా నోడల్ అధికారి సాయి శ్రీధర్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 3 వ తేదీ నుండి 22 వరకు జరిగే ప్రాక్టికల్ ఎగ్జామ్స్ లో ఎలాంటి అవకతవకలు జరగకుండా సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ప్రాక్టికల్ ల్యాబ్స్ ను క్లాస్ రూం లను తనిఖీ చేశారు. ప్రాక్టికల్ ఎగ్జామ్స్ కు సరిపడ ల్యాబ్ పరికరాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ కు అందరు విధ్యార్థులు ఇప్పటి నుండే ప్రిపేర్ కావాలని సక్రమంగా రికార్డ్స్ రాయాలన్నారు. రికార్డ్స్ లేకుండా ఎగ్జామ్స్ కు అనుమతించడం జరగదన్నారు. ఎవరైతే ప్రాక్టికల్స్ కు హాజరు కారో వాళ్ళ ప్రాక్టికల్స్ లలో ఫెయిల్ అయినట్లే నని ప్రతి విద్యార్థి ప్రాక్టికల్స్ మంచిగా చేసి మంచి మార్కులు సాధిస్తేనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈసందర్భంగా లెక్చరర్స్ తో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాక్టికల్స్ లలో మంచి మార్కులు సాధించేలా ప్రిపేర్ చెయ్యాలని ప్రాక్టికల్స్ విద్యార్థులకు అందరూ విధ్యార్థులు హాజరు అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ఛైర్మెన్ అండ్ ప్రిన్సిపాల్ కొయ్యడి సనత్ కుమార్ కళాశాల డైరెక్టర్ కొయ్యడి శిరీష వైస్ ప్రిన్సిపాల్ అజ్మీరా సూరయ్య లెక్చరర్లు పాలడుగుల సంతోష్ లయన్ ప్రవీణ్ నూనవత్ రమేష బోడ వెంకన్న నునావత్ రమేష్ వరంగంటి సందీప్ శ్వేత శాతరాసి కుమార్ బాదావత్ దేవ్ సింగ్ జరుపుల సునీత తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కాళేశ్వరం భూమి పూజ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి డిసెంబర్ 20:** కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు విషయమై బీర సాగర్ పంపు హౌస్ వద్ద రెగ్యులేటరీ పంపు నిర్మాణం కోసం జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తదనంతరం కాళేశ్వరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్శనలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు పరిసరాలు పరి శుభ్రత వైద్య సిబ్బంది విధి నిర్వహణను పరిశీలించారు.

తనిఖీల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సమస్యల పట్ల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మందుల సరఫరా మరియు ఎమర్జెన్సీ సేవల పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో శుభ్రతను నిరంతరం కొనసాగించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. వైద్య సేవలకు వచ్చే ప్రజలకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. రోగుల నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి అవసరమైన సదుపాయాల కల్పన కు ప్రతిపాదనలు అందచేయాలని తెలిపారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ను సందర్శించి వంటగదిని స్టోరు రూం ను ఆకస్మికంగా తనిఖీ చేసి, పరిశుభ్రత పాటించాలని హెచ్ డబ్ల్యూ ఓ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా 8 వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారూ భవిష్యత్తులో ఏం కావలనుకుంటున్నారో అడిగి తెలుసుకుని, చదువుతో పాటు ఆటలు కూడా ఆడాలని విద్యార్థులకు సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్ ఈఈ యాదగిరి మరియు ఏఈ డిఇ లు మెగా కంపెనీ ప్రతినిధులు ఎంపీడీవో వెంకటేశ్వర్లు డిప్యూటీ తహశీల్దార్ కృష్ణ వైద్యాధికారి డాక్టర్ సుస్మిత, హెచ్ డబ్ల్యుఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దా పూర్ గురుకుల పాఠశాలను సందర్శించిన బిజెపి నాయకులు సురభి నవీన్ కుమార్





**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి డిసెంబర్ 20:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలంలోని పెద్దా పూర్ గురుకుల పాఠశాలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ సందర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గురుకులం అంటే ఇంటికి పారిపోయే పరిస్థితి నెలకొందని ప్రస్తుతం కోరుట్ల నియోజకవర్గంలోని పెద్దా పూర్ గురుకుల పాఠశాలలో తల్లిదండ్రులే తాళం వేసి పిల్లలందరినీ ఇంటికి తీసుకెళ్లిన వైనం చాలా ఘోరమైన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు గత 60 ఏళ్లుగా అక్కడే పొలాల మధ్య ఉన్న గురుకుల పాఠశాల ఈ ఏడాది కాలంలో ఇద్దరి ప్రాణాలను బలి తీసుకొని ఇంకెందరో అనారోగ్యానికి కారణమైందని ఇంత జరుగుతున్నప్పటికీ పిల్లల చదువు గురించి,అక్కడ సౌకర్యాల గురించి, ఉన్న వసతుల గురించి పట్టించుకునే నాథుడే లేడని ఇప్పటికి ఒక్క రివ్యూ మీటింగ్ కూడా లేదని ఇంకా గట్టిగా చెబితే విద్యాశాఖకు మంత్రి కూడా లేని దౌర్భాగ్య పరిస్థితిలో తెలంగాణ రాష్ట్రం ఉందని గత టిఆర్ఎస్ ప్రభుత్వం గురుకులాలు అంటూ కిరాయి బంగ్లాలు తీసుకొని పిల్లల భవిష్యత్తుపై ఆధారంలేని ఆలోచననుచేసి అభివృద్ధి చేశామని చెప్పుకున్నారు ఇప్పటి ప్రభుత్వం ఉన్న పిల్లలను కాపాడుకునే పరిస్థితి లేదు, రెండు ప్రభుత్వాలు తెలంగాణ విద్యా విధానాన్ని భ్రష్టు పట్టించాయి అని గురుకుల పాఠశాలలో హాస్టల్లో ఉండాల్సిన పిల్లలు ఈరోజు హాస్పిటల్ బెడ్ పైన ఉంటే ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినటు లేని దయనీయ పరిస్థితిలో మన రాష్ట్ర ప్రభుత్వం ఉందని చెప్పుకోవడానికి సిగ్గుపడుతున్నాం,

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని పూటకోసారి ఢిల్లీ వెళ్లడం మానుకొని గురుకుల పాఠశాల బాట పట్టాలని పిల్లల భవిష్యత్తుపై ఆలోచన చేయాలని హెచ్చరిస్తున్నాం అన్నారు, అనంతరం కోరుట్లలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు, వారితోపాటు బీజేపీ కోరుట్ల నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్,మేట్ పల్లి మండలం బీజేపీ అధ్యక్షులు రాజ్ పాల్ రెడ్డి, మేట్ పల్లి పట్టణ బీజేపీ అధ్యక్షులు బోడ్ల రమేష్,జగిత్యాల జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి ఇందూరి తిరుమలవాసు, కోరుట్ల నియోజకవర్గానికి చెందిన వివిధ మోర్చాల పథాధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పరిపాలన అట్టర్ ఫ్లాప్

# హామీలు అమలు చేయలేక నానా అవస్థలు

**పరి పాలన పై అవగాహనా రాహిత్యం తోనే అరెస్టులు**

**ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బిఆర్ఎస్ కు ?? కు పైగా అసెంబ్లీ సీట్లు ఖాయం**



**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి డిసెంబరు 20:** పరిపాలన పై కనీస అవగాహన లేని సీఎం రేవంత్ రెడ్డి అని రైతు, ప్రజా సంక్షేమం మరిచి విపక్ష పార్టీల నేతలను అరెస్టు చేయిస్తూ కాలయాపన చేస్తున్నారని మాజీ మంత్రి డిఎస్. రెడ్యా నాయక్ ఆరోపించారు. డోర్నకల్ నియోజక వర్గ కేంద్రమైన మరిపెడ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం ఆయన మాజీ జిల్లా గ్రంథాలయం ఛైర్మన్ గుడి పూడి నవీన్ రావు తో కలిసి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలన లో మాజీ మంత్రి కేటీఆర్ హైదారాబాద్ లో ఈ కార్ రేసింగ్ పోటీలను నిర్వహించి ప్రపంచ దేశాలకు వేదిక గా నిలిపి నట్లు తెలిపారు. హైదరాబాద్ ఇమేజ్ ను ప్రపంచ దేశాల ముందు నిలిపి పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు కేటీఆర్ చేసిన కృషి గనీయ మైంది అని కొనియాడారు. రాజకీయంగా కేటీఆర్ ను ఎదుర్కోలేక కార్ రేసింగ్ లో అవినీతి జరిగినట్లు విష ప్రచారం చేస్తూ కేటీఆర్ పై కేసు నమోదు చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ పాలనలో సంక్షేమం నెలకొంటే రేవంత్ ఏడాది పాలన లోనే క్షామం నెలకొందన్నారు రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలకు ఇచ్చిన హామీలు విస్మరించి రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. ఎన్నికల ముందు అలవి కాని హామీలు ఇచ్చి అధికారం దక్కించుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీల అమలు పై కేటీఆర్ నిలదిస్తున్నందుకు సమాధానం చెప్పలేక అక్రమ కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్ రేస్ పై చర్చ పెడుదామని కేటీఆర్ చెబుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. ఏడాది పాలనలోనే రూ. లక్షన్నర కోట్ల అప్పు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఏమైంది.. రూ.7500 రైతు భరోసా ఏదీ..? రూ.5 లక్షల రైతు బీమా, రూ.2500 ఆడ పడుచు లకు, 4 వేల ఆసరా, 6 వేల అంగవైకల్యం కలిగిన వారికి నేటికీ ఎందుకు అందించటం లేదన్నారు. హామీల అమలులో విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల దృష్టిని మరల్చేందుకు సంచలనం కోసం అరెస్టు, విచారణ ల పేర కాలయాపన చేస్తున్నట్లు వెల్లడించారు. కనీస పాలన అనుభవం లేని సీఎం గా రేవంత్ పాలన అట్టర్ ఫ్లాప్ అన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బిఆర్ఎస్ వందకు పైగా అసెంబ్లీ సీట్లు గెలుస్తుందని జోస్యం చెప్పారు తెలంగాణ లో సంస్కృతీ సంప్రదాయాల పైన దాడులు జరుగుతున్నట్లు తెలిపారు. బతుకమ్మ తో కూడిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కోట్లాది నిధులు ఖర్చు పెట్టి మార్చాల్సిన అవసరం ఏమిటో ప్రజలకు చెప్పాలని నిలదీశారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, బిఆర్ ఎస్ జిల్లా నాయకులు గుగులోతు రాంబాబు, తేజావాతు రవీంద్ర నాయక్, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు దిగజార్ల శ్రీనివాస్, దుస్స నర్సయ్య, గోల్కొండ వెంకన్న తదితరుల పాల్గోన్నారు

## మెట్ పల్లి లో ఆటో డ్రైవర్ల ముందస్తు అరెస్టులు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి డిసెంబర్ 20:** హైదరాబాదులో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా మెట్ పల్లి నవ యువ తెలంగాణ డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ముందస్తు అరెస్టులు మెట్ పల్లిలో చేశారు . అరెస్టు అయిన వారిలో జిల్లా అధ్యక్షులు గుగ్లావత్ శివ లాల్ ,జిల్లా జనరల్ సెక్రెటరీ రంగు సంపత్ గౌడ్ అధ్యక్షులు కుడుముల లక్ష్మణ్, పందిరి సాయిలు, ఎండి నవాబ్, దాసరి బుచ్చయ్య, మజీద్ ,వెంకటరమణ తదితరులను పోలీసులు అరెస్టు అయ్యారు



# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం

**- కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు**

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి 20:** ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటనను విడుదల చేశారు. విద్యా ఉపాధి రంగాలను అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి ఉద్యోగాల నియామకాల్లో పారదర్శకతను ప్రదర్శిస్తున్నామని తెలిపారు. ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ లను రూపొందించామని విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే మహిళా సంక్షేమానికి మహాలక్ష్మి పథకం ద్వారా కొత్త పాలనకు శ్రీకారం చుట్టడం జరిగిందని, ఏడాది ప్రజా ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, అర్హులైన వారికి ఉచిత విద్యుత్తు, సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్ ను అందించడం జరిగిందని గుర్తు చేశారు.

అంతేకాకుండా గూడు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్ళను అందించడానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నామని అన్నారు. ఖచ్చితంగా అర్హులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తామని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం ఇప్పటికే ప్రతిష్టాత్మకమైన పథకాలను అమలు చేసి కొత్త చరిత్రను తిరిగి రాసిందని, రైతు భరోసా విధి విధానాలను సైతం రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి తర్వాత రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో నగదును జమ చేస్తామని పేర్కొన్నారు. అదే విధంగా భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం తరపున ఏడాదికి రూ. 12,000 ప్రభుత్వం అందించనుందన్నారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలను నిర్లక్ష్యం చేసి విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని, కానీ తమ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను సైతం ప్రక్షాళన చేస్తుందని, విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి ఇటీవల ప్రభుత్వం కొత్త మెనూ ప్రకటించిందని గుర్తు చేశారు. వచ్చే ఏడాది సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడానికి ఇప్పటికే ప్రభుత్వం కసరత్తులు ప్రారంభించిందని తెలిపారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడంలో తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని గుర్తు చేశారు. అలాంటి పొరపాట్లు తమ ప్రభుత్వం పునరావృతం చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటోందని తెలిపారు చిప్ ఆధారితంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను త్వరలోనే ఇవ్వనుందని, వచ్చే ఏడాది సంక్రాంతి నుండి రేషన్ కార్డు పైన సన్న రకం బియ్యం కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు తమ ప్రభుత్వంపై ఎంతో విశ్వాసంతో ఉన్నారని, ఆ విశ్వాసాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మంచి పాలనను అందిస్తామని జువ్వాడి నర్సింగ్ రావు తెలిపారు.



## కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసును ఉప సంహరించు కోవాలి




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి డిసెంబరు 20:** మెట్ పల్లి పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు బోయినపల్లి చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై పెట్టిన ఈ ఫార్ములా అక్రమ కేసును ఖండిస్తూ కక్ష్య సాధింపు చర్యలను మానుకొని ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ లను అమలు చేయాలని రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, వృద్ధులకు పింఛన్లు 2000 నుండి 4 వేలకు పెంచాలని, గురుకుల పాఠశాలలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బోయిన్ పల్లి చంద్రశేఖర రావు మెట్ పల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మారు సాయి రెడ్డి కౌన్సిలర్ అంగడి పురుషోత్తం మొరపు తేజ, ఆకుల ప్రవీణ్, శ్యాం ప్రసాద్ బండ రాజేందర్ భీమ నాతి సత్యనారాయణ, మెండే రమేష్ పట్టణ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..


## సమగ్ర శిక్ష అభియాన్

# ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ఉద్యోగుల క్రమబద్దీకరణ హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలి..**

**కరీంనగర్ లో ఉద్యోగుల నిరవధిక సమ్మె కు మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ సంఘీభావం... ప్రభుత్వ వైఖరిపై మండిపాటు...**




**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు డిసెంబరు 20:** సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగుల క్రమబద్ధీకరణ ను వెంటనే చేపట్టాలని మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ డిమాండ్ చేశారు. కరీంనగర్ కలెక్టరేట్ వద్ద గత 11 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు శుక్రవారం రోజున రఘునాథ్ సంఘీభావం ప్రకటించి, సమ్మె దీక్ష శిబిరంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సమగ్ర శిక్షా అభియాన్ లో కాంట్రాక్ట్ పద్ధతి పై విధులు నిర్వర్తిస్తున్న వేలాది మంది కార్మికులు గత కొద్ది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు గా లేదన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు కాంట్రాక్ట్ పద్ధతిన దాదాపు 20 ఏళ్లుగా పనిచేస్తున్నారని, వీరికి కనీస వేతనాలను అమలు చేయడం లేదని వాపోయారు. హెల్త్ కార్డులకు నోచుకోలేదని, ఉద్యోగులు చనిపోతే కనీసం ఆర్థిక సాయం కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడంతో పాటు తమ సమస్యలను పరిష్కరిస్తామని గత అసెంబ్లీ ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్ష హోదాలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా నేటికీ అమలు చేయడం లేదన్నారు. సర్వశిక్షా అభియాన్ కార్యక్రమాల అమలు కోసం కేంద్రం 60 శాతం నిధులను ఎప్పటికప్పుడు మంజూరు చేస్తోందని, రాష్ట్రం వాటా విడుదల చేయడం లేదని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తున్నారని అన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని విడిచి పెట్టేది లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తా ళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అండగా ప్రభుత్వం

### - మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్





షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి డిసెంబరు 20: గురుకుల విద్యార్థులకు అండగా ప్రభుత్వం ఉంటుందని గురుకులాల్లో అన్ని వసతులు కల్పిస్తామని మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. టి పిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దా పూర్ గురుకుల పాఠశాలను మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా తో కలిసి సందర్శించారు. పాఠశాలలో సౌకర్యాల గురించి విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం గురుకుల పాఠశాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నదని వసతుల కల్పన కు సహకారం అందిస్తానని తెలిపారు.

## భాష్యం బ్లూమ్స్ పాఠశాలలో ఘనంగా నాల్గవ వార్షికోత్సవ వేడుకలు






**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబరు 20:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భాష్యం బ్లూమ్స్ పాఠశాల 4 వ వార్షికోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతికత యొక్క ప్రాముఖ్యతను దాని వల్ల అద్భుతంగా మారే భవిష్యత్తు ను తెలుసుకొని, ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు ఆ దిశగా విద్యా రంగంలో మార్పులు చెయ్యాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్ తో పాటు విభిన్న రంగాలలో సాంకేతికత యొక్క ప్రాముఖ్యత తెలుసుకొని, పలు సాంకేతిక విద్యలు నేర్చుకొని దేశానికి ఉపయోగపడే ఇన్వెన్షన్ చేసి టెక్నాలజీ లో దేశాన్ని ప్రపంచానికే మార్గదర్శిగా నిలపాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించడం తో పాటు వివిధ పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొల్తూరి మహేష్,నాయకులు బండి శ్రీరాములు, పాఠశాల సిఈవో జక్కుల చైతన్య,డీన్ అర్చన, ప్రిన్సిపాల్ సలోని, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ బాధ్యతలకు భయపడి ఇంటికి రాకుండా..గత పదేళ్లుగా సౌదీలో నే దమ్మున్న పేట వాసి గూడూరు భూమేశ్వర్



**ముగ్గురు ఆడ పిల్లల పెళ్లిళ్లు చేయలేకనే ఫోబియా తో ముఖం చాటేసిన వ్యక్తి**





To
Sri. Anumula Revanth Reddy garu
Honorable Chief Minister of Telangana

Date: 20.12.2024

**Subject: Pravasi Prajavani - Gulf NRI Grievance: Mr. GUDURI BHOOMESHWAR is purposefully not willing to come back from Saudi Arabia to India. He is afraid of not being able to marry off his three daughters and suffering with severe mental stress. Kindly repatriate him.**

My husband, **Mr. Guduri Bhoomeshwar**, S/o. Mr. Guduri Rajaiah, Resident of H. No. 5-73, Village: Dammannapet, Mandal: Medipalli, Dist: Jagtial, Telangana went to Saudi Arabia in April 2014 (10 years ago) and till today not returned to India. We got a last call from him in April 2023. He purposefully avoiding me and my three daughters. He is afraid of not being able to marry off our three daughters. He in severe mental stress. Kindly repatriate him.

My three daughters Ms. Mounika (MCA 1st Year), Ms. Manasa (B.Tech 3rd Year) and Ms. Sahasra (7th Class) are dependents on us.

**Details of Mr. Guduri Bhoomeshwar**

Passport No. E-7175792 Issued at Hyderabad on 23.12.2003 and the validity was expired on 22.12.2013. He travelled to Saudi Arabia in April 2014 with the renewed Passport, but we don't know the details of the renewed Passport.

He is living at **Muhayil, Abha**, Saudi Arabia as an irregular migrant without a valid visa

Earlier he used the following mobile numbers, but not in use present. +96650 1788921, +96650 1843648, +96657 1326731

Consular Jurisdiction: Consulate General of India (CGI), Jeddah, Saudi Arabia

For more details about Mr. Guduri Bhoomeshwar, the following persons may be contacted. **Mr. Kacharla Anjaiah**, Saudi Mobile: +96659 713 6710 India Mobile +91 93460 42475 and **Mr. Ravi**, Saudi Mobile No. +96657 2441535 and and **Mr. Tanvir Ali**, Saudi Mobile: +966 55 405 5379

Kindly find out Mr. Guduri Bhoomeshwar's whereabouts and repatriate him from Saudi

Thanking you. Yours Sincerely

**(Mrs. Guduri Latha)** G. లత
W/o. Mr. Guduri Bhoomeshwar, H. No. 5-73, Village: Dammannapet
Mandal: Medipalli, District: Jagtial, Telangana State. Pin Code: 505 453
Mobile: **+91 98498 87131** and Ms. Manasa (Daughter) +91 73306 82832
Ms. Mounika (Daughter) +91 86396 76212 E-mail: mounikaguduri596@gmail.com


**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు డిసెంబరు 20:** కుటుంబ బాధ్యతలకు భయపడి, ముగ్గురు ఆడ పిల్లల పెళ్లిళ్లు చేయలేననే మానసిక ఒత్తిడి ఫోబియా తో స్వదేశానికి రాకుండా.. గత పదేళ్లుగా సౌదీ అరేబియాలో నే తల దాచుకుంటున్న ఒక గల్ఫ్ కార్మికుడి విషయం వెలుగులోకి వచ్చింది. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మున్న పేట కు చెందిన గూడూరి భూమేశ్వర్ పదేళ్ల క్రితం ఏప్రిల్ 2014 లో సౌదీ అరేబియాకు వెళ్ళాడు. ఇండియాకు రావడానికి విముఖత చూపుతున్న భూమేశ్వర్ ను స్వదేశానికి వాపస్ తెప్పించాలని అతని భార్య గూడూరి లత శుక్రవారం హైదరాబాద్ లో 'ప్రవాసీ ప్రజావాణి' లో వినతి పత్రం సమర్పించారు. ఆమె వెంట ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు మంద భీం రెడ్డి, టీ పీసీసీ ఎన్నారై సెల్ అడ్వయిజర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, గ్రామ ప్రముఖుడు తిప్పర్తి పుల్లయ్య చారి ఉన్నారు.

భూమేశ్వర్ చాలా ఏండ్లుగా సౌదీ నుంచి ఫోన్ చేయకపోవడం వలన... అసలు బతికి ఉన్నాడో లేదో తెలియని పరిస్థితిలో తానూ, తన ముగ్గురు కూతుళ్లు తీవ్రమైన మానసిక క్షోభ అనుభవించామని భార్య గూడూరి లత ఆవేదన వ్యక్తం చేశారు. సౌదీలో ఉన్న తమ గ్రామస్థులు, తెలిసినవారు ఇటీవల అతన్ని ముహాయిల్ అభా ప్రాంతంలో వెతికి జాడ తెలుసుకున్నారని, ఇండియాకు రావడానికి విముఖత చూపుతున్నాడని ఆమె వాపోయారు. తన ముగ్గురు కూతుళ్లు మౌనిక (ఎంసీఏ మొదటి సంవత్సరం), మానస (బీటెక్ మూడో సంవత్సరం), సహస్ర (ఏడవ తరగతి) చదువుతున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లు ప్రత్యేక చొరవ తీసుకుని తన భర్త గూడూరి భూమేశ్వర్ ను సౌదీ నుంచి ఇండియా కు వాపస్ తెప్పించాలని, తమ పిల్లల చదువుకు సహాయం చేయాలని లత విజ్ఞప్తి చేశారు.

## రాంనగర్ డివిజన్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు:మొద్దు నిద్రలో అధికారులు

**- అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారం.**

**- బడా బాబుల అక్రమ నిర్మాణాల జోలికి వెళ్ళని అధికారులు.**





**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబరు 20:** ముషీరాబాద్ సర్కిల్ పరిధిలోని రాం నగర్ డివిజన్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అనుమతులు ఒకలా ఉంటే నిర్మాణాలు మరోలా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణ దారులు అధికారుల అండతో చెలరేగి పోతున్నారంటూ విమర్శిస్తున్న స్థానికులు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు వారి వద్ద నుండి భారీగా ముడుపులు తీసుకుంటూ వారికి సహకరిస్తున్నారంటూ ఆరోపిస్తున్న స్థానిక ప్రజలు. మామూలు పేదవాడు చిన్న ఇల్లు నిర్మించుకుంటే ఎలాంటి నోటీసు ముందస్తు సమాచారం లేకుండా హుటా హుటినా జెసి బి తో వచ్చి నేల మట్టం చేసే అధికారులకు బడా బాబుల బడా అక్రమ నిర్మాణాలు కనిపించవా వాటి జోలికి వెళ్ళరా అంటూ మండిపడుతున్న స్థానికులు. ఇప్పటికైనా అధికారులు బడా బాబులు ఇచ్చే ముడుపులకు ఆశ పడకుండా, మున్సిపల్ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని, అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న స్థానిక ప్రజలుఈ కార్యక్రమంలో జిల్లా సేవా దళ్ అద్యక్షుడు అందె మారుతి, కల్లెడ గంగాధర్, గద్దల భరత్, అమ్ముల పవన్ లు పాల్గొన్నారు


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com